దీపావళి సందడి





→ తిరుపతిలో పూలమార్కెట్ వద్ద కిటకిటలాడుతున్న జనం

జిల్లాలో ఆదివారం దీపావళి సందడి నెలకొంది. కేదారగౌరీ వ్రతం పూజా సామగ్రి, గుమ్మడి కాయలు, ప్రమిదల కొనుగోళ్లతో తిరుపతి సహా పట్టణాల్లో దుకాణాల వద్ద జనం కిక్కిరిశారు. టపాకాయల కొనుగోలు కేంద్రాల వద్ద జనం పలచగా కనిపించారు.

- తిరుపతి(కల్చరల్), ఆంధ్రజ్యోతి

ముక్కంటి ఆలయంలో కార్తీక శోభ

● కేదార గౌరీవ్రతానికి ఏర్పాట్లు పూర్తి







ఆలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు

శ్రీకాళహస్తి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా ఆలయంలో విద్యుత్ దీపాలంకరణలు చేశారు. భక్తులకు అవసరమయ్యే ఏర్పాట్లు ఆలయ అధికారులు చేస్తున్నారు. అదే విధంగా బ్రహ్మగుడి ఆవరణలో కేదారిగౌరీవ్రతం జరగనుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లును కూడా పూర్తి చేశారు.

ఎస్వీఎంసీలో పారా మెడికల్ కోర్సులకు ఇంటర్వ్యూలు

తిరుపతి(వైద్యం), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఎస్వీ వైద్య కళాశాలలోని పలు డిప్లమా అల్లైడ్ హెల్త్‌సైన్స్ ప్రొఫెషనల్ కౌన్సిల్, పారా మెడికల్ కోర్సులకు సంబంధించి మిగిలిన సీట్లకు ఈ నెల 21న కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రవిప్రభు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లమా ఇన్ అనస్థీషియా టెక్నాలజీలో 3, డిప్లమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నాలజీలో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వీటికి మంగళవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు అర్హులైన విద్యార్థులు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 9440879943కు సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు పోలీస్ పీజీఆర్ఎస్ రద్దు

తిరుపతి (నేరవిభాగం), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) రద్దు చేశారు. దీనిని గమనించి ఎవరూ తిరుపతికి రావద్దని ఎస్పీ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా తక్షణ సహాయం కోసం సమీప పోలీసు స్టేషన్లలో సంప్రదించాలని సూచించారు.

మద్యం మత్తులో రౌడీల వీరంగం

తిరుపతి(నేర విభాగం), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి):తిరుపతిలో ఆదివారం రాత్రి మద్యం మత్తులో రౌడీలు వీరంగం చేశారు.తుడా రోడ్డు సర్కిల్ వద్ద కొందరు తప్పతాగి అటువెళ్లే వాహనాలు ఆపి దాడికి దిగారు. ఈ దాడిలో ఇద్దరు గాయపడ్డారు. పోలీసులు ఆ తాగుబోతులను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనతో స్థానికులు భయాందోళన చెందారు.

పంచాయతీ కార్మికులకు బాణసంచా పంపిణీ

తిరుపతి అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): దీపావళిని పురస్కరించుకుని మంగళం క్వార్టర్స్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, ఇతర సిబ్బందికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు బాణసంచా బాక్సులను పంపిణీ చేశారు. టీడీపీ మంగళం క్వార్టర్స్ గ్రామకమిటీ అధ్యక్షుడు సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో 19 మందికి అందజేశారు.



టపాకాయల దుకాణాలపై ఆంక్షలు సరికాదు

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : టపాకాయల దుకాణాలపై ఆంక్షలు సరికాదని సనాతన ధర్మపరిరక్షణ సమితి సభ్యుడు కిరణ్ అన్నారు. పండగకు ఒకరోజు ముందే దుకాణాలను మూసేయాలని ఆర్డీవో ఉత్తర్వులు సరికాదని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ కొందరు 19, 20వ తేదీల్లో, మరికొందరు 20, 21 తేదీలలో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. అయితే 19వ తేదీ సాయంత్రానికి టపాకాయల దుకాణాలను మూసేయాలని ఆర్డీవో ఆంక్షలు పెట్టడం బాధాకరమన్నారు. పండుగ రోజు దుకాణాలు పెట్టొద్దని చెప్పడం భావ్యం కాదని, ఆ ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని కోరారు. లేకపోతే వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని తెలిపారు. అధికారులు ఉదార స్వభావంతో ఆలోచన చేయాలని కోరారు.



తిరుపతి ఆటోనగర్ స్థలాలకు 22ఏ నుంచి విముక్తి కల్పించిన నేపథ్యంలో కలెక్టర్ వెంకటేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎస్వీ ఆటోనగర్ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్‌భరత్‌రెడ్డి, ఆటోనగర్ సర్వీస్ సొసైటీ చైర్మన్ పి.లోకనాథరెడ్డి, మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, కోశాధికారి విజయ్ తదితరులు

ఉత్సాహంగా ట్రెక్కింగ్



తిరుపతి(కల్చరల్), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : తిరుపతి అడ్వెంచర్ అడిక్ట్స్ ఆధ్వర్యంలో ఆదివా రం ట్రెక్కింగ్ ఉత్సాహంగా సాగింది. 45ఏళ్ల పైబడిన వారి నుంచి 19 ఏళ్ల యువకుల వరకు 30 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రతి ఆదివారమూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే విధంగా తిరుపతి పరిసరాల్లోని పర్వతాలు, అటవీ క్షేత్రా లు, నదీ పరీవాహక ప్రాంతాలు, ఆహ్లాదకరమైన ప్రదేశాల్లో పర్యటి స్తున్నారు. ట్రెక్కింగ్ ఎంతో అనుభూతి నిస్తోందని, ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని అడ్వెంచర్ అడిక్ట్స్ వ్యవస్థాపకుడు ఇనేష్ సిద్ధార్థ కోరారు.

హాకీ, బాల్ బ్యాడ్మింటన్ విజేత ఎస్వీ ఆర్ట్స్ కళాశాల

తిరుపతి(క్రీడలు), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఎస్వీయూ ఇంటర్ కాలేజీ టోర్నమెంట్‌లో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడాకారులు హాకీ, బాల్‌బాడ్మింటన్‌లో విజేతలుగా నిలిచారు. ఎస్వీ ఆర్ట్స్ మైదానంలో రెండు రోజులుగా మూడు అంశాలలో పోటీలు నిర్వహించారు. బాల్ బ్యాడ్మింటన్‌లో సీఎస్ఆర్ డిగ్రీ కాలేజీ(వీలేరు)జట్టుపై, హాకీలో ఎస్వీయూపై ఆర్ట్స్ కళాశాల జట్టు విజయం సాధించింది. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీపై నగరి డిగ్రీ కళాశాల జట్టు గెలుపొందింది. ముఖ్య అతిథులుగా ఎస్వీయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎం.శివశంకర్‌రెడ్డి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్‌రెడ్డి, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎస్.ముస్తక్‌అహ్మద్ హాజరై విజేతలకు ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి వివరాల మేరకు.. తిరుపతి-రేణిగుంట పరిధిలోని రిలయన్స్ అండర్ బ్రిడ్జి వద్ద సుమారు 50 సంవత్సరాల వయసున్న వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు రయాకు తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలూ లేక పోవడంతో మార్చురీకి తరలించారు.

ఉద్యోగుల హామీల అమలు హర్షణీయం



ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఏపీఎన్జీవోస్ నేతలు

తిరుపతి(వైద్యం), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడమే కాకుండా బకాయిలు చెల్లిస్తుండటం హర్షణీయమని ఏపీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు అన్నారు. స్థానిక ఏపీఎన్జీవోస్ భవనంలో ఆదివారం ఏపీఎన్జీవోస్ నేతలతో కలిసి థ్యాంక్యూ సీఎం సార్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో డీఏ ప్రకటించకుండా, బకాయిలు చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించడం సంతోషకరమన్నారు. జీపీఎస్, ఏపీజీఎల్ఐ, సీపీఎస్‌లతోపాటు ఉద్యోగులకు రావాల్సిన కాంట్రిబ్యూషన్, ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను కలిపి ఇప్పటికే రూ.15 వేల కోట్లు చెల్లించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి శ్రీనివాసులు, నేతలు మురళి, లోకేష్ పాల్గొన్నారు.

థ్యాంక్యూ సార్...ప్రభుత్వ బహుమతి అందింది



పూజకు శాలువకప్పి సన్మానిస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు

తిరుపతి(క్రీడలు), అకోబరు 19(ఆంధ్రజ్యోతి): స్థానిక మహిళా వర్సిటీ సమీపంలోని గాయత్రినగర్‌కు చెందిన దండు పూజ 2023 అక్టోబరులో గోవాలో జరిగిన నేషనల్ గేమ్స్‌లో షటిల్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం కైవసం చేసుకుంది. అలాగే టీమ్ ఉమెన్ క్యాటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించింది. ఆ మేరకు అప్పటి వైసీపీ ప్రభుత్వం ఆమెకు నగదు బహుమతి ప్రకటించింది. ఆ తర్వాత పట్టించుకోలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు నగదు బహుమతులు జమ చేయడంలో భాగంగా పూజకు రూ.8లక్షలు అందింది. ఈ క్రమంలో ఆమె ఆదివారం శాప్ చైర్మన్ రవినాయుడిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పూజను సత్కరించారు. మరిన్ని పతకాలు సాధించి, దేశానికి, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో శశిధర్ పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు

● టీటీడీ బోర్డు చైర్మన్, ఈవో

తిరుమల, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): శ్రీవారి భక్తుల జీవితాల్లో దీపావళి వెలుగు, సంతోషం నింపాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆకాంక్షించారు. శ్రీవారి భక్తులకు, ఉద్యోగులకు, శ్రీవారి సేవకులకు ఆదివారం ఓ ప్రకటన ద్వారా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

దీపావళి ప్రతి ఇంటా వెలుగులు నింపాలి



కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఈ దీపావళి పండుగ జిల్లాలోని ప్రతి ఇంటా వెలుగులు నింపాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆకాంక్షించారు. అంధకారంపై వెలుగు సాధించిన విజయమే దీపావళి అని పేర్కొన్నారు. బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుని ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం నిండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

సురక్షిత దీపావళి అందరి బాధ్యత



ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సిరి, సౌభాగ్యం నింపాలని ఆంకాక్షించారు. పిల్లలు టపాకాయలు కాల్చే సమయంలో పెద్దలు దగ్గర ఉండాలని సూచించారు. బాణసంచా కేంద్రాలు, వ్యాపారులు భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు కంట్రోలు రూము 112కు సమాచారమివ్వాలని కోరారు.

ఐఏఎస్‌వో జాతీయ కార్యదర్శిగా డాక్టర్ నరేంద్ర

తిరుపతి(వైద్యం), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): స్విమ్స్ సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్ర ఐఏఎస్‌వో(ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ అంకాలజీ) జాతీయ కార్యదర్శిగా ఎన్నికైనట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం గోవాలో నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ అంకాలజీ 38వ జాతీయ సదస్సులో జాతీయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఘనంగా ఆయుధపూజ

చంద్రగిరి: పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లెలో ఆదివారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. టీడీపీ నాయకులు, కార్యకర్తల వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు వినీల్, బడి సుధాయాదవ్‌లు హాజరయ్యారు. దుర్గమ్మకు వినీల్ పూజలు నిర్వహించారు.

ముగిసిన కల్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

చంద్రగిరి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం రాత్రి పూర్ణాహుతితో ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల, కొలువు నిర్వహించారు. అనంతరం యాగశాలలో వైదిక కైంకర్యాలు జరిగాయి. శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లను కల్యాణ మండపంలో కొలువు దీర్చి సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించారు. 7 గంటల నుంచి 8 గంటల వరకు యాగశాల వైదిక కైంకర్యములు, పూర్ణాహుతి, కుంభప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పవిత్రోత్సవాలు ముగిశాయి. కార్యక్రమాలలో జేఈవో వరప్రబ్రహ్మం దంపతులు, డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, అర్చకులు బాలాజీరంగాచార్యులు, శేషాద్రిచార్యులు, నారాయణాచార్యులు, పార్థసారధి, సూపరింటెండెంట్లు రాజ్‌కుమార్, రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



పవిత్రాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జేఈవో వీరబ్రహ్మయ్య

బీఎస్ఎన్ఎల్ రూపాయి ప్లాన్

తిరుపతి(సెంట్రల్), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు రూపాయి ప్లాన్ విడుదల చేసింది. రూపాయి సిమ్ కొనుగోలు చేసి యాక్టివేషన్ చేసుకుంటే 30 రోజులు 4జీ మొబైల్ సేవలను ఉచితంగా అందిస్తుందని డీజీఎం వెంకోబరావు తెలిపారు. దీపావళి నుంచి నవంబరు 18 వరకు అమలులో ఉంటుందన్నారు. అపరిమితంగా వాయిస్‌కాల్స్ చేసుకునే అవకాశముందన్నారు. రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటాను వినియోగించుకోవచ్చన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాకాల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మొగరాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2014-15 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశమయ్యారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు సుమ లత, టీచర్లను సన్మానించారు.

అయ్యప్ప కీర్తనలతో మార్మోగిన ఐతేపల్లె



మునిశంకరయ్య దంపతులను సత్కరిస్తున్న భక్తులు

చంద్రగిరి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఐతేపల్లెలోని జీఆర్‌కే కల్యాణ మండపంలో ఆదివారం అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో నీ గానమే నాప్రాణం కార్యక్రమం జరిగింది. ఉదయం 5 గంటలకు కాషాయ ధ్వజారోహణానంతరం గోపూజ నిర్వహించారు. 6 గంటలకు అఖండ భజన ప్రారంభించి సాయంత్రం 6.30 గంటలకు వరకు కొనసాగింది. అయ్యప్పస్వాముల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి పడిపూజ, శాంతి వచనం నిర్వహించారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి కమిటీ జిల్లా సెక్రటరీ, గురుస్వామి ఎస్.మోహన్, రాజ్‌దేశ్‌పాండే,రామచంద్రయ్య, రామ్మూర్తి,భాస్కర్ భజన బృందాలు, గాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారి



తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో తప్పిపోయిన ఓ చిన్నారిని మహిళా పోలీసులు ఆదివారం తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. వివరాలిలా ఉన్నాయి. శనివారం సాయంత్రం తిరుపతిలోని గోవిందరాజుల స్వామి ఆలయం వద్ద ఉండగా ఐదారు నెలల చిన్నారి ఏడుస్తూ కనిపించింది. చుట్టుపక్కల విచారించినా ఎవరూ లేరు. దీంతో ఆ బిడ్డను ఇంటికి తీసుకెళ్లి రాత్రంతా సంరక్షించా'నంటూ ఆదివారం ఉదయం బిడ్డ సహా ఒకామె మహిళా పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ఆమెతో పాటు బిడ్డను తీసుకుని ఈస్ట్ పోలీసు స్టేషన్లో విచారించగా బిడ్డ తప్పిపోయినట్లు ఫిర్యాదు రాలేదని చెప్పారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో శక్తి టీమ్ సభ్యులు విచారణ జరిపి, బిడ్డ తల్లితండ్రుల వివరాలు సేకరించారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి బిడ్డను అప్పగించారు. మహిళా పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

నాపై ఆరోపణలు అవాస్తవం

● డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ

తిరుపతి, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): తన డివిజన్లో నివాసాల పునాదులకు ఇబ్బంది కలిగిస్తున్న ఓ నిర్మాణంపై ఆరా తీస్తే డబ్బులు డిమాండ్ చేశానంటూ అసత్య ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నానని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్ అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారని అధికారులను నిలదీశానన్నారు. దీనిపై టీడీపీ నేత జేబీ శ్రీనివాస్ శనివారం కార్పొరేషన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో తన అనుచరులతో వచ్చి దురుసుగా ప్రవర్తించారన్నారు. ఈ వివాదాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లానని, కూటమి అధినాయకులకూ నేరుగా వెళ్లి వివరిస్తానన్నారు.

యూనిఫాం పంపిణీ

తిరుపతి రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): అవిలాల గ్రామ పంచాయతీలో ఆదివారం వాహనాలకు ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సిబ్బందికి యూనిఫాం, బూట్లు, సోపులు, నూనె, డెటాల్, స్వీట్లు, టపాసుల బాక్స్‌ను సర్పంచ్ వెంకటరమణ అందజేశారు. ఉప సర్పంచ్ కవితాగోపాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, SYED KHAJA VALI (Old Name) S/o SYED KHAJA PEER R/o. 9/479-2, Agadi Street, Duvvur, CUDDAPAH,YSR Dt. AP-516001. I changed my name to SYED AHMED PEER (New Name) S/o SYED KHAJA PEER. Henceforth I will be known as SYED AHMED PEER (New Name).

AJT - 1734

CHANGE OF SURNAME

I, SARAPURAJU DURGARAJU (Old Name) S/o SARAPURAJU SUBRAMANYAM RAJU, R/o. 1-377 A.Utukuru, RAJAMPET, ANNAMAYYA Dt.AP-516115. I changed my Surname to SURAPURAJU DURGARAJU (New Name) S/o SARAPURAJU SUBRAMANYAM RAJU. Henceforth I will be known as SURAPURAJU DURGARAJU (New Name).

AJT - 1735

HEALTH CARE

డా॥కె.కీర్తన(M.D., Pediatrics, SVMS &Ex Senior Resident, RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్న పిల్లల వైద్యనిపుణులు. 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. శ్రీ విష్ణు చిన్న పిల్లల హాస్పిటల్, మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డికాలనీ, తిరుపతి. సెల్: 63035 53359

AJT - 1729

RENT / LEASE

For Rent / Lease – Fully Furnished Building in Tirupati Available: A 3-floor independent building, each floor a 2BHK luxury unit with AC, modern interiors, and premium furnishings. Ideal for Airbnb, homestay, or family use. Location: Mulasthanna Yellamma Temple Road, Opp. Subash Nagar, Near Leelamahal Circle, Korlagunta, Tirupati – 517501. Contact: +1 9492067830

AJT - X

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 246955

TOLET

Two Bed Room Flat With Car parking Facility Available Adress 19-9-61,B1,Old Tiruchanoor Road, OPP Electrical DE Office,Jayalakshmi Colony, Tirupati Con: 8074282118

AJT -1733

కళ్యాణ వేదిక

★ ఆర్యవైశ్య & అందరికీ 1ST & 2ND సంబంధాలు చూడబడును. రిజిస్ట్రేషన్ ఫీజు 2118/ మా వద్ద చాలా ప్రొఫైల్స్ కలవు. సంప్ర: RK మ్యారేజ్ సర్వీసెస్ - 8332000801 AJH-003503

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

టీచర్ల సమస్యల పరిష్కారానికి సీఎం హామీ

ఘనంగా ధన్వంతరి జయంతి


తిరుపతి(కల్చరల్), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : స్థానిక దివ్యరామం ప్రాంగణంలో ఆదివారం ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్థ ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో 2008 వనమూలికలతో ధన్వంతరి అభిషేకాలు, 108 పుష్పాలతో అష్టోత్తరం, హోమాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, డాక్టర్ పార్థ సారథి, రాజేష్, జనసేన నేత నీలాద్రి, టీడీపీ నేత కుప్పల గిరిధర్ పాల్గొన్నారు.











తిరుచానూరు ఆలయ పవిత్రతను కాపాడండి


తిరుపతి(కల్చరల్), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ పవిత్రతను కాపాడాలని హిందూ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మునిరామిరెడ్డి కోరారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలయ సిబ్బంది భక్తుల పట్ల కనీస మర్యాద లేకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఒక భక్తురాలి పట్ల అనుచితంగా ప్రవర్తించిన జమేదార్‌పై వేటు వేసినా మిగిలిన సిబ్బందిలో మార్పు కనిపించలేదన్నారు.


పర్యావరణ హిత దీపావళి చేసుకోవాలి

తిరుపతి అర్బన్, (ఆంధ్రజ్యోతి): ప్రజలు దీపావళిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని తెలియజేశారు.

అలరించిన నృత్య ప్రదర్శన

తిరుచానూరు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): శిల్పారామంలో వారంతపు సెలవును పురస్కరించుకుని ఆదివారం జరిగిన నృత్య ప్రదర్శన అలరించింది. బెంగళూరుకు చెందిన అవిఘ్న అభ్యాస ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌కు చెందిన విద్యార్థులు పలు భక్తి గీతాలకు నృత్య ప్రదర్శన చేశారు.





తిరుపతి(విద్య), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షుడు శవన్నగారి బాలాజీ తెలిపారు. శనివారం రాత్రి విజయవాడలోని సీఎం నివాసంలో జరిగిన ఉద్యోగ సంఘాల నేతల సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. వేతన సవరణ కమిటీ (పీఆర్‌సీ) చైర్మన్‌ను నియమించి వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, కేంద్ర మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ అమలు చేయాలని, పెండింగ్ డీఏల విడుదల, పేరుకుపోయిన బకాయిలను చెల్లించి, హెల్త్‌కార్డులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, హైస్కూల్ ప్లస్‌ను బలోపేతం చేయడం, సీపీఎస్ ఉద్యోగులపై కేసులను ఎత్తివేయడం వంటి పలు ముఖ్యమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు బాలాజీ తెలిపారు.



సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న బాలాజీ

హథీరాం బావాజీ చరిత్రను కాపాడుకోవాలి


తిరుమల, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): హథీరాం బావాజీ చరిత్ర కనుమరుగు కాకుండా చూడాలని తెలంగాణ బంజార సంఘం నేతలు అన్నారు. మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే ఈటెల రాజేంద్ర తదితరులు ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. తిరుపతిలో హథీరాం బావాజీ మఠం కూల్చివేత అంశంపై పరిశీలనకు తాము వచ్చామని చెప్పారు. మఠానికి ఉన్న అనేక ఆస్తులు మాయం అయ్యాయని, ఉన్న ఆస్తులను అయినా కాపాడుకోవాలనే లక్ష్యంతో తామున్నామన్నారు. టీటీడీ బోర్డులో బంజారాలకు సభ్యులుగా అవకాశం కల్పించాలన్నారు. మఠానికి ప్రత్యేక ట్రస్టును ఏర్పాటు చేసే దిశగా సీఎం, డిప్యూటీసీఎంలు ఆలోచనలు చేయాలన్నారు. రాబోవు కాలంలో ఇదే అంశంపై పార్లమెంట్‌లోనూ ప్రస్తావిస్తామని, ప్రధాని మోదీ దృష్టికి కూడా తీసుకెళతామన్నారు.

డీఏ మంజూరుపై ఫ్యాప్టో హర్షం


ఎర్రావారిపాలెం, అక్టోబర్ 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ,పెన్షనరలకు రాష్ట్ర ప్రభుత్వం 3.64 శాతం కరువుభత్యం(డీఏ) మంజూరు చేయడం పట్ల ఉపాధ్యాయ సంఘాల ఫ్యాప్టో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం వారు స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలకు ఉద్యోగులతో మాట్లాడేందుకు సమయం కూడా కేటాయించలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిలుపుదల చేసిన డీఏ మంజూరుకు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకోవడం సంతోషకరమన్నారు. సమావేశంలో మల్లీశ్వర్ ,కన్నయ్య, సిద్ధయ్య, వెంకటరమణ, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 9 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు. - తిరుమల ఆంధ్రజ్యోతి









ఎన్‌ఎస్‌ఆర్ కాలనీ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయండి

నాయుడుపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట పట్టణంలోని ఎన్‌ఎస్‌ఆర్ కాలనీ, విన్నమాల దళితవాడ రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని ఆయా కాలనీవాసులు ఆదివారం తిరుపతి ఎంపీ గురుమూర్తిని కలసి వినతిపత్రం అందజేశారు. రైల్వే గేట్ మరమ్మతులకు గురవడంతో మూసివేశారని, దీంతో దాదాపు 8 కిలోమీటర్లు చుట్టు తిరిగి తమ కాలనీలకు రాకపోకలు సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, రైల్వే డివిజన్ మేనేజర్‌కు విషయం తెలియజేసి సమస్య పరిష్కారం చూపుతామని ఎంపీ గురుమూర్తి చెప్పారు. కార్యక్రమంలో తడుకు చెందు, గోవిందు శ్రీనివాస్, వెంకటేష్, మునస్వామి, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ గురుమూర్తితో ఎన్‌ఎస్‌ఆర్ కాలనీవాసులు





నడవాలన్నా.. నరకమే

- అధ్వానంగా యాలకారికండ్రిగ రోడ్డు
- పట్టించుకోని అధికారులు


బురదలో దిగబడిపోయిన ఆటోను నెట్టుతున్న ప్రయాణికులు

పెళ్లకూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నడవాలంటేనే నరకం చూపిస్తున్న రోడ్డుతో యాలకారికండ్రిగ గ్రామస్తులు విసిగిపోతున్నారు. మండలంలోని చింతపూడి నుంచి యాలకారికండ్రిగకు వెళ్లే రోడ్డు బురదమయమై దుస్థితికి చేరుకుంది. సుమారు కిలోమీటరు ఉన్న ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో కనీసం స్కూల్ బస్సులు కూడా రావడంలేదు. ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడడం సర్వసాధారణంగా మారింది. రోడ్డును బాగు చేయాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదు. తారు రోడ్డు కాకపోయిన కనీసం గ్రావెల్ తోలి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

మదీనా కాలనీలో కార్డెన్ సెర్చ్

తడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తడ కండ్రిగ పంచాయతీ మదీనా కాలనీలో ఆదివారం ఉదయం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలోని పోలీసులు తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని 10 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ చెంచుబాబు అన్నారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, ఎస్‌ఐ కొండపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడం: కిలివేటి

తడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, అక్రమ కేసులు బనాయిస్తే భయపడేవారు ఎవరూ లేరని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆదివారం పూడి గ్రామంలో సర్పంచ్ పరమశివం కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పరమశివంరెడ్డిపై 7 అక్రమ కేసులు నమోదు చేశారని, న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసినా మళ్లీ కొత్తగా కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. ఇలాగే చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ నాయకులు ఆర్మగం, మునస్వామిరెడ్డి, సుందరరెడ్డి, పృధ్వీ, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణంలో తనిఖీలు

పెళ్లకూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్వాయిపాడు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాన్ని ఆదివారం సాయంత్రం తహసీల్దార్ హరికృష్ణ, నాయుడుపేట రూరల్ సీఐ సంఘమేశ్వరరావు, ఎస్‌ఐ నాగరాజు తనిఖీ చేశారు. దుకాణదారులు నిబంధనలను అమలు చేస్తున్నారా.. లేదా అని ఆరా తీశారు. నింబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట ఆర్‌ఐ సంతోషీబాయి ఉన్నారు.

ఆలయ భూముల పరిరక్షణకే వేలం: టీడీపీ

వాకాడు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో ఉన్న నాగేశ్వరస్వామి, అళఘునాథస్వామి, కోదండరామస్వామి ఆలయాల భూముల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని టీడీపీ నాయకులు సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి అన్నారు. వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆరోపణలను టీడీపీ నేతలు ఆదివారం ఖండించారు. విజయశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాల పరిధిలో ఉన్న 95 ఎకరాలు ఉండగా, అందులోని 20 ఎకరాల్లో బీసీ కాలనీ, మసీదు, పశువుల ఆస్పత్రి ఉన్నాయన్నారు. మిగిలిన భూములకు వేలం నిర్వహిస్తే ఆయా దేవాలయాలకు ఆదాయం చేకూరుతుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో కేవలం రూ.13 లక్షలు మాత్రమే ఆదాయం వచ్చినట్లు వైసీపీ నాయకులు లెక్కలు చూపారని, కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ5.20 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు.

రైతులకు అండగా ఉంటాం

వాకాడు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతులకు అన్యాయం జరిగితే నేదురుమల్లి కుటుంబం అండగా ఉంటుందని నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వాకాడులోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అలఘనాథ స్వామి, నాగేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాల భూములకు సంబంధించి వేలంపాట నిర్వహిస్తే రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. కొడవలూరు భక్తవత్సల్‌రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

వాకాడు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందన హర్షణీయమని వాకాడు, కోట మండలాల ఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు తిరుమూరు కృష్ణయ్య అన్నారు. దీపావళి పండుగ కానుకగా నవంబరు నుంచి ఒక డీఏ విడుదల, 60 రోజుల్లో నగదు రహిత వైద్యం అందేలా చూసేందుకు కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు

వెంకటగిరి టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): లైసెన్సు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమణ అన్నారు. ఆదివారం స్థానిక విశ్వోదయ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసులు దుకాణాలను ఆయన పరిశీలించారు. యజమానులకు పలు సూచనలు చేశారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.













శ్రీకాళహస్తి
సత్యవేడు

ముక్కంటి సేవలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



శ్రీకాళహస్తి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా టపాకాయల విక్రయాలు



రేణిగుంట, అక్టోబరు 19(ఆంధ్ర జ్యోతి): పట్టణంలో టపాకాయల విక్రయాలు పోటాపోటీగా సాగాయి. మండల పరిధిలో రెండు టపాకాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ దుకాణాల వద్ద, పట్టణ ప్రధాన వీధుల్లో హోల్‌సేల్ ధరలకే టపాకాయలంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతోపాటు రాయితీలు కూడా పెట్టారు. దీంతో ఆయా దుకాణాల వద్ద కొనుగోళ్ల రద్దీ కనిపించింది. ఇక పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నాలుగు దుకాణాల వద్ద వ్యాపారాలు పెద్దగా సాగలేదు. దీంతో వీరు కూడా పోటాపోటీగా తక్కువ ధరలకు విక్రయాలు చేపట్టడంతో జనం గుమిగూడారు.

బుచ్చినాయుడుకండ్రిగ, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనల ప్రకారమే బాణసంచా అమ్మకాలు జరపాలని తహసీల్దార్ శ్రీదేవి, ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని తెలుగుగంగ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను తహసీల్దార్, ఎస్ఐలు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లైసెన్సులు కలిగిన ఏడు దుకాణాలను పరిశీలించారు. ఒక దుకాణంలో డ్రమ్‌లో నీళ్లు పెట్టకపోవడంపై మందలించారు. బాణసంచా దుకాణాలు దగ్గర ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. టపాకాయలు అధిక రేట్లకు అమ్మకూడదన్నారు.

మా భూమి కాజేశారు

రికార్డులు తారుమారు చేసిన తహసీల్దార్ ● న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 19(ఆంధ్ర జ్యోతి): రికార్డులు తారుమారు చేసి కాజేసిన మా భూమిని ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు అనసూయమ్మ, పాండురంగయ్య కోరారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పిట్టలవారి సంధుకు చెందిన తాము బుచ్చినాయుడుకండ్రిగ మండలం పల్లమాల గ్రామంలో సర్వే నంబరు 79/3లో ఐదు ఎకరాల భూమిని 2011లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ భూమి 2012లో తమ అనుభవంలోకి రాగా 2019లో పాసుపుస్తకాలు కూడా మంజూరైనట్లు చెప్పారు. పంటల సాగు నిమిత్తం శ్రీకాళహస్తి ఇండియన్ బ్యాంకులో రుణం కూడా తీసుకున్నట్లు తెలిపారు. కొన్ని రోజులుగా పల్లమాల గ్రామానికి చెందిన శేఖర్ భూమి తమదంటూ వివాదానికి దిగడంతో కేసులు కూడా అయ్యాయని వివరించారు. కోర్టులో కేసు వేసినట్లు చెప్పారు. ఈనెల 8వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో తమ పేరుతోనున్న భూములు 10వ తేదీకి రవీంద్రబాబు పేరుమీదకు మారిపోయాయని తెలిపారు. ఇది తహసీల్దారు చేసిన కుట్ర అని ఆరోపించారు. ఈ విషయమై అడిగితే సరైన సమాధానం ఇవ్వకపోగా హైకోర్టు ఆదేశాలతో రికార్డులు మార్చినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈనెల 17వ తేదీన బీఎన్‌కండ్రిగ తహసీల్దారు కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. దీంతో తమపై కేసులు పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి, విచారణ జరిపి రికార్డులు తారుమారు చేసిన అధికారులపై చర్యలు తీసుకుని తమ భూమి ఇప్పించి న్యాయం చేయాలని, లేకపోతే ఆత్మహత్యే శరణ్యమన్నారు.



భూముల రికార్డులను చూపుతున్న బాధితులు

దీపావళికి నోచుకోని బండారుపల్లి మిల్లువీధి ప్రజలు

ఏర్పేడు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని బండారుపల్లి లో ఉన్న మిల్లువీధి మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు సిమెంటు రోడ్డు చెరువులా మారింది. దీంతో ఇళ్ల నుంచి ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. మిల్లువీధి పల్లంగా ఉండటంతో వర్షపునీరు రోడ్డుపై నిల్వ చేరింది. దీంతో ఈ వీధిలో సుమారు 40 కుటుంబాల వరకు దీపావళి పండుగ జరుపుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ఇంటి ముందు టపాకాయలు, దీపాలు వెలిగించడానికి ఆస్కారం లేకుండాపోయిందని వాపోతున్నారు. సిమెంటు రోడ్డు ఎత్తుగా నిర్మించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోలేదంటున్నారు.. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని బండారుపల్లివాసులు కోరుతున్నారు.


మిల్లు వీధిలో నిలిచి ఉన్న వర్షపు నీరు



పాఠశాల అభివృద్ధికి రూ.25వేల వితరణ

కేవీబీపురం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎంఏరాజులకండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల అభివృద్ధికి టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులునాయుడు దీపావళిని పురస్కరించుకుని రూ.25వేలను అందజేశారు. దీనిని పంచాయతీ కార్యదర్శి గోవిందస్వామి, ఉపాధ్యాయులు గుణశేఖర్, రమేష్, మునికుమార్, మధుసూదన్ స్వీకరించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడి మృతికి నివాళి

శ్రీకాళహస్తి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కుడిచేతి మురళి ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీతారాం, సురేంద్రరెడ్డి, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరశురామేశ్వరుడి సేవలో తిరుపతి డీఎఫ్‌వో

ఏర్పేడు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రసిద్ధి చెందిన గుడిమల్లం పరశురామేశ్వరస్వామిని ఆదివారం తిరుపతి డీఎఫ్‌వో వి.సాయిబాబా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ గిరినాయుడు, ఈవో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.



వేమాలమ్మ విగ్రహం ధ్వంసం



బుచ్చినాయుడుకండ్రిగ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుక్కంబాకం గ్రామ దేవత వేమాలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి ధ్వంసం చేశారు. పంచాయతీలోని తానగల్లులో కేటీ రోడ్డు పక్కన ఉన్న వేమాలమ్మ ఆలయ గేటును పగలగొట్టి లోపల ఉన్న విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగలు ధ్వంసం చేశారు. ఆదివారం ఉదయాన్నే భక్తులు ఆలయానికి పోగా దేవత విగ్రహం ధ్వంసం కావడం చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంజేరమ్మ సేవలో ఎమ్మెల్యే ఆదిమూలం

వరదయ్యపాళెం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం వడమాలపేట సమీపంలో కొలువై ఉన్న అంజేరమ్మను ఆదివారం సాయంత్రం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ దీపావళి రోజున అమ్మవారిని దర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దురాజు తదితరులు పాల్గొన్నారు.



పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి









టీచర్ల సమస్యల పరిష్కారానికి సీఎం హామీ

తిరుపతి(విద్య), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ తెలిపారు. వేతన సవరణ కమిటీ (పీఆర్‌సీ) చైర్మన్‌ను నియమించి వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని, కేంద్ర మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ అమలు చేయాలని, పెండింగ్ డీఏల విడుదల, పేరుకుపోయిన బకాయిలను చెల్లించి, హెల్త్‌కార్డులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, హైస్కూల్ ప్లస్‌ను బలోపేతం చేయడం, సీపీఎస్ ఉద్యోగులపై కేసులను ఎత్తివేయడం వంటి పలు ముఖ్యమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు బాలాజీ తెలిపారు.

ఎస్ఐ సస్పెన్షన్

చిత్తూరు అర్బన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు తాలుకా ఎస్ఐ మల్లికార్జునను ఎస్పీ తుషార్ సస్పెండ్ చేశారు. దీపావళి సందర్భంగా ఏటా నగరంలోని టపాసుల దుకాణదారులంతా కలిసి సుమారు 400 టపాసుల బాక్సుల్ని తాలుకా పోలీసులకు అప్పగిస్తారు. ఇక్కడి నుంచి జిల్లా కేంద్రంలో ఉన్న పోలీసు శాఖలోని అన్ని విభాగాల సిబ్బందికి ఆ బాక్సులు అందుతాయి. అన్ని దుకాణదారులు కలిసి కొంత మొత్తంలో డబ్బులు కూడా ఇస్తారు. దాన్ని ఆయుధ పూజకు, ఉన్నతాధికారులకు డ్రై ఫ్రూట్స్ వంటి వాటికి ఖర్చు చేస్తారు. ఇది ఈ స్టేషన్‌లో ఏటా జరిగే తంతు.ఏటా టపాసుల దుకాణదారుల తరపున దీన్ని డీల్ చేసే వ్యాపారి ఈసారి కూడా ఎస్ఐ మల్లికార్జునతో మాట్లాడారు. ఈసారి టపాసుల బాక్సులు 50కి మించి ఇవ్వలేం అన్నారు. చాలామందికి ఇవ్వాల్సి ఉంది, 50 సరిపోవు, కనీసం 400 బాక్సులు అయినా ఇవ్వండి అని ఎస్ఐ అడిగారు. డబ్బుల గురించి కూడా ఆ వ్యాపారి కావాలనే పదే పదే ఎస్ఐతో చర్చించారు. దీన్ని మొత్తం రికార్డు చేశారు. ఓ ప్రజాప్రతినిధి పీఏతో ముందుగా అనుకున్న ఒప్పందం మేరకు ఎస్ఐతో మాట్లాడిన రికార్డింగును పీఏకి ఇచ్చారు. ఆ పీఏ దీన్ని డీఐజీకి, కలెక్టర్‌కు, ఎస్పీకి పంపించారు. దీంతో ఉన్నతాధికారులు అప్పటికప్పుడు మల్లికార్జునను సస్పెండ్ చేశారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారి



తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో తప్పిపోయిన ఓ చిన్నారిని మహిళా పోలీసులు ఆదివారం తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. వివరాలిలా ఉన్నాయి. 'శనివారం సాయంత్రం తిరుపతిలోని గోవిందరాజుల స్వామి ఆలయం వద్ద ఉండగా ఐదారు నెలల చిన్నారి ఏడుస్తూ కనిపించింది. చుట్టుపక్కల విచారించినా ఎవరూ లేరు. దీంతో ఆ బిడ్డను ఇంటికి తీసుకెళ్లి రాత్రంతా సంరక్షించా'నంటూ ఆదివారం ఉదయం బిడ్డ సహా ఒకామె మహిళా పోలీసు స్టేషన్‌కు వచ్చారు. ఆమెతో పాటు బిడ్డను తీసుకుని ఈస్ట్ పోలీసు స్టేషన్లో విచారించగా బిడ్డ తప్పిపోయినట్లు ఫిర్యాదు రాలేదని చెప్పారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో శక్తి టీమ్ సభ్యులు విచారణ జరిపి, బిడ్డ తల్లితండ్రుల వివరాలు సేకరించారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి బిడ్డను అప్పగించారు. మహిళా పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

రేణిగుంట, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలో జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. స్థానిక అంబేడ్కర్ కూడలి సమీపంలోని భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, భాగ్యరాజ్, కమిటీ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్టింగ్ చేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులతోపాటు డీఎస్పీ శ్రీనివాసరావు, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ జయచంద్ర, వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

12వ పీఆర్సీని ప్రకటించండి

గూడూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు 12వ పీఆర్సీని వెంటనే ప్రకటించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు వేతనాలను పెంచాలని, పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. నవంబరు 15,16 తేదీల్లో ఒంగోలులో జరగనున్న మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, చెంగయ్య, శివకుమార్, బీవీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలు తగదు

వెంకటగిరి టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): రాజకీయాల్లో కక్షసాధింపు చర్యలు తగదని కుమ్మరి శాలివాహన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య అన్నారు. ఆదివారం స్థానిక శివనాగేశ్వరి ఫంక్షన్ హాల్‌లో కుమ్మరి శాలివాహన సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత కక్షలతో అక్రమంగా అరెస్టు చేయించడం సరికాదన్నారు. వెంకటగిరిలో జనసేనా పార్టీని నిలబెట్టింది గూడూరు వెంకటేశ్వర్లు మాత్రమే అని, ఈ విషయాన్ని అధిష్టానం గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘ నాయకులు శివ, రమేష్, ఏకాంబరం, కృష్ణయ్య, వేణుగోపాల్, రాజేష్, రత్నయ్య, చంద్ర, చంద్రమౌళి, మధు తదితరులు పాల్గొన్నారు.

అల్లంపాడులో కోటి సంతకాల సేకరణ

కోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కోట మండలం అల్లంపాడులో ఆదివారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ జరిగింది. ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేరిగ మురళీధర్, వైసీపీ సీఈసీ సభ్యుడు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పరిశీలకుడు దిరేంద్రవర్మ తదితరులు స్థానికుల నుంచి సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్‌గౌడ్, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, పాముల సురేంద్ర, కస్తూరయ్య యాదవ్, ఈశ్వరరెడ్డి, రాంబాబు, జడ్పీటీసీ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ట్రెక్కింగ్

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : తిరుపతి అడ్వెంచర్ అడిక్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం ట్రెక్కింగ్ ఉత్సాహంగా సాగింది. 45ఏళ్ల పైబడిన వారి నుంచి 19 ఏళ్ల యువకుల వరకు 30 మంది సభ్యులు పాల్గొన్నారు. ప్రతి ఆదివారమూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే విధంగా తిరుపతి పరిసరాల్లోని పర్వతాలు, అటవీ క్షేత్రా లు, నదీ పరీవాహక ప్రాంతాలు, ఆహ్లాదకరమైన ప్రదేశాల్లో పర్యటి స్తున్నారు. ట్రెక్కింగ్ ఎంతో అనుభూతి నిస్తోందని, ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని అడ్వెంచర్ అడిక్ట్స్ వ్యవస్థాపకుడు ఇనేష్ సిద్ధార్థ కోరారు.

ఐఏఎస్‌వో జాతీయ కార్యదర్శిగా నరేంద్ర

తిరుపతి(వైద్యం), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): స్విమ్స్ సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ నరేంద్ర ఐఏఎస్‌వో(ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ అంకాలజీ) జాతీయ కార్యదర్శిగా ఎన్నికైనట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం గోవాలో నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ అంకాలజీ 38వ జాతీయ సదస్సులో జాతీయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, పలువురు వైద్యాధికారులు ఆయన్ను అభినందించారు.



ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆమె ప్రత్యేక రాహుకేతు సర్పదోష నివారణ పూజలను చేయించుకున్నారు. అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆమెను ఆశీర్వదించి స్వామిఅమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ముక్కంటి ఆలయ పాలకమండలి మాజీ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, వైసీపీ నాయకులు వాసుదేవనాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి, పగడాల రాజు, మునికృష్ణారెడ్డి, కంఠా ఉదయ్, మున్నా రాయల్ తదితరులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేంద్ర, మహబూబా బాద్ ఎంపీ బలరాం, ఎమ్మెల్యే రామచందర్‌నాయక్ కూడా కుటుంబ సమేతంగా ముక్కంటిని దర్శించుకన్న వారిలో ఉన్నారు.




ఆలయం వద్ద కల్వకుంట్ల కవిత - ఈటల రాజేంద్ర తదితరులు



పసుపులేటి సేవలు విస్తరించాలి



కోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కోటలోని పసుపులేటి చారిటబుల్ ట్రస్టు సేవలు మరింతగా విస్తరించాలని సెంట్రల్ బ్యాంక్ మాజీ వైస్ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోటలోని ప్రగతి ఆస్పత్రిలో కాన్పు చేయించుకొన్న ఇద్దరు బాలింతలకు ట్రస్టు ద్వారా రూ.10వేల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ప్రగతి ఆస్పత్రి ఛైర్మన్ పసుపులేటి కిషోర్, డాక్టర్ దివ్యప్రియ, షిరిడీసాయి అక్షయ సేవాసమితి కన్వీనర్ అల్లం రమణయ్య, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

టపాకాయల దుకాణాలపై ఆంక్షలు సరికాదు

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి) : టపాకాయల దుకాణాలపై ఆంక్షలు సరికాదని సనాతన ధర్మపరిరక్షణ సమితి సభ్యుడు కిరణ్ అన్నారు. పండగకు ఒకరోజు ముందే దుకాణాలను మూసేయాలని ఆర్డీవో ఉత్తర్వులు సరికాదని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ కొందరు 19, 20వ తేదీల్లో, మరికొందరు 20, 21 తేదీలలో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. అయితే 19వ తేదీ సాయంత్రానికి టపాకాయల దుకాణాలను మూసేయాలని ఆర్డీవో ఆంక్షలు పెట్టడం బాధాకరమన్నారు. పండుగ రోజు దుకాణాలు పెట్టొద్దని చెప్పడం భావ్యం కాదని, ఆ ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని కోరారు.

కూరగాయల పంపిణీ

గూడూరు అర్బన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, బాలకృష్ణంరాజు, నాగరాజు, చెంచునారాయణ, సుధీర్‌రెడ్డి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును కొనసాగించాలి

కోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించాలని ఆ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, పోలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కోటలో భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రాయితీలను కొనసాగించాలన్నారు. అదే విధంగా సభ్యత్వాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం గూడూరు డివిజన్ అధ్యక్షుడు ఎస్‌డి రఫీ, నాయకులు గండికోట మధు తదితరులు ఉన్నారు.



మట్టి ప్రమిదల పంపిణీ



కోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కోట బజారులోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఆదివారం కోట టౌన్ రోటరీ క్లబ్ దాతృత్వంతో మహిళలకు ఉచితంగా మట్టి ప్రమిదలను పంపిణీ చేశారు. టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, పెన్నక్క చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నెల్లూరు మోహన్‌రెడ్డి, నెల్లూరుపల్లి కొత్తపాళెం సహకార సంఘం ఛైర్మన్ ఉచ్చూరు రవీంద్రనాథ్‌రెడ్డి, పసుపులేటి కిషోర్, మధుయాదవ్ చేతుల మీదుగా మహిళలకు మట్టి ప్రమిదలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు షంషుద్దీన్, దారా సురేష్, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు అభినందన



కోట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు కోటలోని ప్రగతి విద్యాసంస్థల్లో సీతారామ ధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ అభినందన జరిగింది. ఉపాధ్యాయులను వాకాడు ఎంఈవో నసీంఆలీ, ప్రగతి విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్, షిరిడీసాయి అక్షయ సేవాసమితి కన్వీనర్ అల్లం రమణయ్య, అనంతాచార్యులు శాలువాలు, మెమెంటోలతో అభినందించారు. కార్యక్రమంలో ఆవుల సుబ్బయ్య, రవి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తుల పంపిణీ



గూడూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం రెడ్ సేవాసంస్థ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా దివ్యాంగులకు దుస్తులు, స్వీట్లు, టపాసులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు మనపాటి రవీంద్రబాబు, జనా సుధీర్, రాజేష్, శ్రీనివాసాచారి, శ్రీధర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హిత దీపావళి చేసుకోవాలి

తిరుపతి అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): నగర ప్రజలు దీపావళి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని, వాతావరణాన్ని కాలుష్యం చేసే బాణసంచాకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని, ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని కోరారు.









